తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
25 మార్చి 2025
పేజీలు : 8



## ఆర్జీ-2 ఏరియా గుర్తింపు సంఘంతో యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశం

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 24 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంచార్జ్ జీఎం మాలోత్ రాముడు ఆద్వర్యంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంతో నిర్మాణాత్మక కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించింది. సోమవారం ఆర్జీ-2 ఏరియాలో నెలకొన్న పలు సమస్యలను నిర్మాణాత్మక కమిటి సభ్యులు యాజమాన్యం దృష్టికి తీసుకవచ్చి చర్చించడం జరిగింది. దీనిలో ముఖ్యంగా మిగతా2లో



## సిసి రోడ్డు పనులు ప్రారంభం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 24 (జనం సాక్షి)

కామారెడ్డి జిల్లా కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సోమవారం నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపట్టిన సుమారు 20 లక్షల విలువైన సి సి రోడ్డు పనుల ప్రారంభ పూజా కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## కవితకు బీఆర్ఎస్ శ్రేణుల ఘనస్వాగతం

**పిట్లం,మార్చి24,(జనం సాక్షి)**
ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం బాన్సువాడ పట్టణంలో పెద్ద మసీదు ఎదురుగా ఉన్న బక్రాన్ బీడీ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మండల కేంద్రం నుండి వెళ్తుండగా అండర్ పాస్ వంతెన వద్ద బీఆర్ఎస్ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమెను శాలువాతో సన్మానించి టపాసులు కాల్చరు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

✧ నష్టపరిహారం తక్షణమే చెల్లాంచాలి ✧ పెద్దపల్లి నియోజకవర్గంలో 2627 ఎకరాల్లో పంట నష్టం
✧ సీఎం రేవంత్ రెడ్డి వినతిపత్రం అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,మార్చి 24(జనంసాక్షి) :**
ఈనెల 21న కురిసిన అకాల రాళ్ళ వర్షం, వడగండ్ల వాన పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో రైతులు పంట నష్టపోయారని, వారికి తక్షణమే పంట నష్టపరిహారం అందించాలని, అందుకు నిధులు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు. సోమవారం, హైదారాబాద్ అసెంబ్లీ హాల్ సీఎం ఛాంబర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పెద్దపల్లి నియోజకవర్గంలో పంట నష్టం, రైతులకు పరిహారం చెల్లింపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని 2 మండలాల్లోని 11 గ్రామాల్లో 1035 మంది రైతులకు చెందిన వరిపంట దెబ్బతిందని, 6 మండలాల్లోని 28 గ్రామాల్లో 828 మంది రైతులకు చెందిన 1084 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు వర్షం వల్ల నష్టం వాటిల్లిందని సీఎంకు తెలిపారు. ఒక మండలంలోని గ్రామంలో 30 మంది రైతులకు సంబంధించి 20 ఎకరాల్లో కూరగాయల తోటలు దెబ్బతిన్నాయని వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వ్యవసాయ అధికారులతో పంటనష్టం సర్వే చేయించి ప్రాథమిక అంచనా రూపొందించామని పేర్కొన్నారు. తాను స్వయంగా పెద్దపల్లి నియోజక వర్గంలోని పంటపొలాలు, మొక్కజొన్న చేన్లు, కూరగాయల తోటలను పరిశీలించి పంట నష్టంపై అధికారులతో సమీక్షించానని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. 1896 మంది రైతులకు చెందిన 2627 ఎకరాల్లో పంటలు నష్టపోయారని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని పంటనష్టపోయిన రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. ఇందుకు గాను దెబ్బతిన్న పంటలకు రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని సీఎంను ఎమ్మెల్యే కోరారు. అవసరమైన మేరకు నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి రైతులను ఆదుకుంటామని అభయమిచ్చారని ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. నష్టపరిహారం తక్షణమే అందేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులకు తొందరలోనే పరిహారం అందించి ఆదుకుంటామని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు.



## ట్రాఫిక్ ఇబ్బందులు.. పట్టించుకోని పోలీసులు..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 24 (జనంసాక్షి)**
అసలు ఇరుకు రోడ్లు ఆపైన ట్రాఫిక్ తిప్పలు... భక్తులు నడవాలంటే కూడా పలు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారము స్వామివారి దర్శించుకునేందుకు వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు ఈ క్రమంలో ఆలయ ప్రధాన రహదారిపై పోలీసులు లేకపోవడంతో ఆలయ పరిసర ప్రాంతాలు ట్రాఫిక్ తో ఇబ్బందులు పడ్డారు. ప్రతిరోజు పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టినప్పటికీ సోమవారము భక్తుల రద్దీ అధికంగా ఉన్న క్రమంలో పోలీసులు బార్కెడ్లు ఏర్పాటు చేయకపోవడంతో ఆటోలు, ద్విచక్ర వాహనాలు,కార్ల రద్దీతో భక్తులకు, పట్టణ ప్రజలు పలు ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా పోలీసులు ఆలయ ప్రధాన రహదారి పై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.



## నాటు తుపాకీ కలకాలం

**ఇద్దరు వ్యక్తులను గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు..**



**రాయికల్ మార్చి24 (జనంసాక్షి):** రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో అనుమానస్పందంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించినారు. వారి వద్ద నుండి నాటు తుపాకీ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అనుమానితులను అదుపులోకి తీసు కున్నారు. వారి వద్ద ఉన్న నాటు తుపాకీని స్వాధీనం చేసుకొని పూర్తి విచారణ చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు మరింత సమాచారం వెల్లడించాల్సి ఉంది.



## సమస్యల వలయంలో తండాలు

### పట్టించుకోని అధికారులు

**నిజంసాగర్ మార్చి 24 (జనంసాక్షి)**
నిజంసాగర్ మండలంలోని పలుతాండాల్లో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి తెలియక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇటు పంచాయతీ అధికారులు, ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ లోపంతో సమస్యలు తాండవం చేస్తున్నాయి. తాజాగా మల్లూరు తండాలోని జగదాంబ సేవాలాల్ ఆలయం ఆవరణలో బోరు మోటారు చెడిపోయి కొన్ని నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాండవాసులు సేవాలాల్ మాల ధరించిన సుమారు 20 మంది స్వాముల ఆలయం లో ఉంటున్నారు. వీరికి స్నానానికి ఇతర అవసరాలకు తీవ్ర నీటి ఎద్దడి ఎదురవుతుంది. పంచాయతీ కార్యదర్శి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రతిరోజు తండాకి రావడం లేదని తమగోడు ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాక ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసినట్లు తాండవాసులు తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఆలయం ఆవరణలో నీటి వసతిని కల్పించాలని కోరుతున్నారు.

# క్రీడలు శరీర దారుఢ్యానికిఎంతగానో దోహదపడుతాయి

## -ఏరియా ఎస్‌ఓటుజీఎం మాలోత్ రాముడు -ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ స్నేహపూర్వక క్రికెట్ పోటీలు

**యైటీంక్లయిన్ కాలనీ మార్చి 24 (జనంసాక్షి) :** క్రీడలు మానసికంగా, శరీర దారుఢ్యానికి ఎంతోగానో దోహదపడుతాయని ఆర్జీ-2 ఎస్‌ఓటుజీఎం మాలోత్ రాముడు సూచించారు. సోమవారం అబ్దుల్ కలాం క్రీడా మైదానంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ స్నేహపూర్వక క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ పోటీ ప్రపంచంలో ఆధునాతన సాంకేతికను ఉపయోగించి నూతన ఒరవడిని కనబరుస్తూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. ఏ రంగంలోనైనా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకవచ్చినప్పుడే మనుగడ కొనసాగుతుందన్నారు. ఒకే రంగంలో ఉండే వ్యక్తుల మధ్య స్నేహపూర్వకమైన పోటీతత్వం ఉండాలన్నారు. ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతితోపాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విజయ్, కోశాధికారి సతీష్, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు చంద్రమౌళి, లగిశెట్టి చంద్రమౌళి, గుండా అశోక్, ఎరవెల్లి గోపాల్‌రావు, నూతి రాజు, బిక్షపతి, రావికంటి నవీన్, గూడెల్లి తిరుపతి, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌గౌడ్, రావూఫ్, అనిల్, గూడెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-2 ఏరియా గుర్తింపు సంఘంతో యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశం

ఓసీపీ-3 లో ఫిబ్రవరి 2025 నెలకు సంబందించి స్పెషల్ ఇన్సెంటివ్‌కు అర్హత సాదించారని యాజమాన్యం మార్చి 3న నోటీసు బోర్డు వేయడం జరిగిందని అర్హతగల వారికి ఇన్సెంటివ్ చెల్లించాలన్నారు. ఫిబ్రవరి నెలలో 22 మస్టర్‌లు చేసిన ప్రతి కార్మికునికి స్పెషల్ ఇన్సెంటివ్ ఇచ్చేలా ఏర్పాటు చేయాలని, గతంలో మాదిరిగా డయల్ యువర్ జియం, మీట్ యువర్ జియం కాలనీలో పాదయాత్రలను చేపట్టాలని, ఓసీపీ-3 సీహెచ్‌పీలో ప్లేడే, పీహెచ్‌డీలను అవసరాల నిమిత్తం పెంచాలని కోరారు. ఫ్రీవే బిన్ లోడింగ్, కంట్రోల్ రూమ్ (జునియర్ ఆపరేటర్) లలో పనిచేయువారికి యాక్టింగ్‌లు ఇవ్వాలని, పోతన కాలని, మహాత్మా గాంధీ క్వార్టర్స్ యందు ఓపెన్ జిమ్‌ను అందుబాటులోకి ఏర్పాటు చేయాలన్నారు. వకీల్‌పల్లి మైన్ యందు ట్రేడ్స్ మెన్‌లకు సరైన రెస్ట్ రూమ్, మైనింగ్ స్టాఫ్, %జుడవీ% పోర్మేన్స్‌లకు రెస్ట్ రూమ్స్, టాయిలెట్స్‌లను నిర్మించాలన్నారు. ఆర్జీ-2 లో సరిపడా క్లర్క్ లను నియమించవలెను. యాక్టింగ్ చేస్తున్న యాక్టింగ్ క్లర్క్‌లను క్లర్క్‌లను పర్మినెంట్ చేయాలన్నారు. తదితర సమస్యలపై యాజమాన్యానికి సూచించారు. గుర్తింపు సంఘం నిర్మాణాత్మక కమిటి సభ్యులు తెలిపిన సమస్యలను ఏరియాలలో నిర్ణయం తీసుకునే సమస్యలను సంభంధిత అధికారులకు పూర్తి చేయడం జరుగుతుందని, కార్పొరేట్ ఉన్నత స్థాయి అధికారుల అనుమతులు, పరిష్కార సాధ్యాసాధ్యాలు పరిజ్ఞానలోకి తీసుకొని నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఇంచార్జీ జీఎం గుర్తింపు సంఘం నాయకులకు సూచించారు. ఈ సమావేశములో నిర్మాణాత్మక కమిటి సభ్యులు కె.రాజరత్నం, బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, బి.శ్యాంసన్, గంధం సాంబశివరావు, ఏ.రవి కుమార్, మామిడి మహేందర్, అధికారులు నర్సింహారావు, ఎర్రన్న, సంతోష్ కుమార్, ధనుంజయ, ఎస్.అనిల్ కుమార్, మురళీకృష్ణ, జి.డేవిడ్, డా. మహిపాల్, వేణుగోపాల్, సతీష్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# పశు వైద్య శిభిరాలను రైతులు వినియోగించుకోవాలి

## జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట, మార్చి 24,(జనంసాక్షి):
ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర గ్రామంలో ఉచిత పశు వైద్య శిభిరం ఏర్పాటు చేయగా జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ నరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ షేక్ సాబేర బేగంతో సోమవారం ప్రారంభించారు. జిల్లా పశువైద్యాధికారి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ పశు వైద్య శిభిరాలను రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు. జిల్లాలో రైతులు పేశువులను పెంచుకుంటూ వ్యవసాయంలో ఒక వంతు భాగాన్ని రైతులు పాడీ ద్వారా వచ్చే డబ్బులను తమ అవసరాలకు నిత్యం వాడుకుంటున్నారని అన్నారు. ప్రతి రైతు ఇంటి ముందు కనీసం రెండు పాడి పశువులను కనపడేవిధంగా తెలంగాణలో ఒక ఆచారం ఉందన్నారు. పాడి పశువులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తక్షణం తమను సంప్రదించవచ్చని అన్నారు. మార్కెట్ కమిటిల ద్వారా మందులను కొనుగోలు చేసి పశువులకు వచ్చే రకరకాల జబ్బులను నయం చేసే మందులను ఉచితంగా పంపిణి చేస్తామని అన్నారు. జిల్లాలో ప్రతి గ్రామంలో పశువైద్య శిభిరాలు నిర్వహించడానికి తనతో పాటు తన పశు వైద్య సిబ్బంది సిద్దంగా ఉన్నారని అన్నారు. ఒకవైపు పాడి పశువులపై సబ్సిడీలను ఇస్తూ మరోవైపు పంటలకు గిట్టుబాటు ధరలను కూడా అందిస్తుందని అన్నారు. సీజనల్ వారిగా వచ్చే వ్యాధులకు టీకాలను కూడా సకాలంలో వేస్తామన్నారు. పాడిపశువులతో రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని తమ కోరిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రాహుల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, మార్కెట్ కమిటి కార్యదర్శి సునీల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి వంగ మల్లారెడ్డి, డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, రాజేందర్, బాలయ్య, గంట లక్ష్మి, నారాయణరెడ్డి, నాయకులు గంట బుచ్చగౌడ్, ఎల్లయ్య, వెంకటేష్, శ్రీకాంత్, లక్ష్మణ్, పరశురాములు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మార్వో ని సత్కారం..

**గంభీరావుపేట మార్చి 24 (జనం సాక్షి )**
గంరావు పేట మండల కేంద్రంలోని నూతనంగా బదిలీ పై వచ్చిన ఎమ్మార్వో మారుతి రెడ్డిని, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి , సెస్ డైరెక్టర్ నారాయణరావు, శాలువాతో సత్కరించినారు.



# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ

ఎల్లారెడ్డిపేట, మార్చి 24,(జనంసాక్షి):
ప్రపంచ క్షయా వ్యాధి దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రం, బొప్పాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలోని వైద్య సిబ్బంది సోమవారం టిబి వ్యాధి పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. బొప్పాపూర్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో మండల ప్రాథమిక కేంద్ర వైద్యాధికారిణి సారియా అంజుమ్ మాట్లాడుతూ వారం రోజులకు పైగా దగ్గు వచ్చిన, ఆకలి మందగించిన, బరువు తగ్గినా, రాత్రి పూట చెమటలు పట్టిన లక్షణాలతో వున్న వారిని గుర్తించి క్షయ వ్యాధి భారీన పడకుండా ఉండేందుకు చికిత్స అందించి క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి ఎన్ రజిని, సుపర్‌వైజర్ డి. పద్మ, ఎన్ పద్మజ, ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ బాబు, డాక్టర్ రఘు, డాక్టర్ ఓంకార్‌లు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారుల దాడులు

## ముగ్గురిపై కేసులు నమోదు....

ఎల్లారెడ్డిపేట, మార్చి 24,(జనంసాక్షి):
ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని రాజన్నపేట, కిష్టునాయక్ తండా, గుండారం గ్రామాలలోని గిరిజన తండాల్లో ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాటుసారా కేంద్రాలపై సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సిరిసిల్ల డిటిఎఫ్ ఎస్ఐ శైలజ, కరీంనగర్ ఏసి ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్ఐ మాజిద్‌ల నేతృత్వంలో జరుగగా నాటు సారా తయారీకి నిలువ చేసిన వంద లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. 11 లీటర్ల నాటుసారాను పట్టుకొని నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. నిషేదిత నాటు సారాయి తయారు, విక్రయాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాటుసారా తాయారుదారుల, విక్రయదారుల సమాచారం ఇవ్వాలని సిఐ కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది రాజు, కిషోర్, మల్లేష్, యోగి వర్మ, లలిత, సుమన్, రాకేష్‌లు పాల్గొన్నట్లు ఎక్సైజ్ సిఐ తెలిపారు.



# సర్వే నెంబర్ 647 లో జరుగుతున్న అక్రమాలపై తక్షణమే విచారణ చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించిన అమ్మ వెంకటేష్ యాదవ్

**జమ్మికుంట, మార్చి 24 (జనం సాక్షి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 647 సర్వేనెంబర్ లో గల శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని 633 సర్వే నెంబరు లో దొంగ పట్టా చేయడం జరిగిందని దానిపై చర్యలు తీసుకోవాలని సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అమ్మ వెంకటేష్ యాదవ్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.అనంతరం వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ 647 సర్వే నెంబర్లో గల రెండు ఎకరాల భూమి ఏ విధంగా తప్పుడు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేశారు అని అలాగే 647 సర్వే నెంబర్ లో నెంబర్ లోదాదాపు నాలుగు ఎకరాల భూమి దొంగ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. స్థలం ఒక కాడ, సర్వేనెంబర్ మరొక కాడ ఉన్నటువంటి రెవెన్యూ ధ్రువ పత్రాలను కలెక్టరు కి సమర్పించి దీనిపైన వివరణ కోరడం జరిగిందని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు ఇట్టి ప్రభుత్వ భూములను అక్రమార్కుల వద్ద నుండి కాపాడి తమ ఆధీనంలోకి తీసుకొని అవసరమైతే ఆ స్థలాన్ని గూడు లేని నీరుపేద ప్రజలకు కేటాయించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగిందని అమ్మ వెంకటేష్ యాదవ్ తెలిపారు.



# రాజ్యాంగ పరిరక్షణ పై ప్రతి పౌరునికి వివరించాలి

**జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో సంవత్సరం వరకు గ్రామ.. జాతీయస్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టాలి**

**ప్రతి గ్రామంలో అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్ర చేపట్టాలని కార్యకర్తలకు పిలుపు.**

**కరీంనగర్ బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి) :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమము, ఒక సంవత్సరం కాలం పాటు ప్రతి గ్రామాన్ని, వార్డు, డివిజన్, మండలంలోని ప్రతి గడపను తడుతూ జరిగే దేశవ్యాప్త పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు మానకొండూరు ఎమ్మెల్యే , కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కరీంనగర్ డిసిసి కార్యాలయం జిల్లా కాంగ్రెస్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సి డబ్ల్యూ సి మెంబర్, ఏఐసీసీ సెక్రటరీ వంశీ చందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, జిల్లా స్థాయి ఈ కార్యక్రమానికి సంబంధించి కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల సమన్వయకర్తలుగా నియమితులైన నమిండ్ల శ్రీనివాస్, పటేల్ రమేష్ రెడ్డి, ఎన్ గాల వెంకట్రామిరెడ్డి లు, కరీంనగర్ హుజురాబాద్ శాసనసభ, స్థానాలకు పోటీ చేసిన పురుమల్ల శ్రీనివాస్, ఒడితెల ప్రణవ్ బాబు, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్ హాజరైనారు.

మొదట కార్యక్రమం ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా సమన్వయకర్త రుద్ర సంతోష్ సమావేశానికి విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ఎల్ఈడి స్క్రీన్ మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ వివరించారు. మొదట చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సమన్వయకర్తలు నమిండ్ల శ్రీనివాస్, ఏఐసిసి ఆదేశాల మేరకు గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఈ కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రస్థాయిలో జిల్లాని ప్రథమ స్థానంలో ఉండేలా ప్రణాళిక రూపొందిస్తామని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడబ్ల్యుసి మెంబర్ ఏఐసీసీ సెక్రెటరీ చల్లా వంశీ చందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన పార్టీ శ్రేణులను అభినందిస్తున్నానని, మీ అందరి కష్టంతోనే పార్టీ అధికారంలోకి వచ్చిందనిజాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా తెలంగాణ మొదటి స్థానంలో ఉండేది.

రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ప్రారంభించిన డిజిటల్ మెంబర్షిప్ లో దాదాపు 42లక్షల సభ్యత్వం చేసి తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ ఏఐసీసీ అధ్యక్షులుగా పదవి చేపట్టి 100 సం.లు పూర్తినయినందువల్ల ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మనం రాజ్యాంగం అమలు చేసుకొని 75సం.లు పూర్తి అయినందువల్ల ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగిందన్నారు.పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ని అవమాన పరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై బాపు జై భీమ్ కార్యక్రమం చేపడుతున్నామని పార్టీ శ్రేణులు గాంధీ అభిమానులు పెద్ద ఎత్తున రాజ్యంగా పరిరక్షణ పాదయాత్ర చేపట్టి ప్రతి పౌరునికి రాజ్యాంగం గురించి, ప్రజాస్వామ్యం గురించి వివరించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందని, జిల్లా స్థాయిలో కార్యక్రమం పూర్తి చేసుకొని మండల స్థాయిలో ఉగాది, రంజాన్ లోపల మండల, వార్డు, డివిజన్ స్థాయిలో కార్యక్రమం చేయుటకు రూపకల్పన చేసుకోవాలని సోమవారం రోజే మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి ఆ వివరాలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు అందజేయాలని ఏప్రిల్ 2 నుండి పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, నాయకులు ఆరెపల్లి మోహన్, బొమ్మ శ్రీరామ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, శ్రావణ్ నాయక్, కర్రసత్య ప్రసన్న రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మునిగంటి అనిల్, మడుపు మోహన్, కొరివి అరుణ్ కుమార్, ఆకారపు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, బ్లాక్, మండల, నగర, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.





## తాడువాయి లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తాడ్వాయి ( జనం సాక్షి)**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కే మదన్ మోహన్ రావు రూ.20 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది మహేందర్ రెడ్డి, అంబిర్ శ్యామ్ రావు సంజీవులు మెట్టు చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం



నిజంసాగర్ మార్చి 24 (జనంసాక్షి) ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయ వ్యాధి నివారణ లో భాగంగా పలు సూచనలు చేసినట్లు మండల వైద్యాధికారి రోహిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గల ఆస్పత్రులకు చికిత్స కొరకై ప్రజలు వచ్చినప్పుడు వ్యాధిని గుర్తించి సూచనలు చేస్తూ నివారణ మాత్రలను అందించాలని సూచించారు. అనంతరం అడల్ట్ బి సి జి టీకా వినియోగంపై అవగాహన కల్పించారు. 50 సంవత్సరాల పైబడిన వ్యక్తులు పొగ త్రాగే వ్యక్తులు మధుమేహం సంబంధిత రోగులకు బీసీజీ టీకాను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రత్నం, వెంకటనారాయణ, మధుసూదన్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు

# బండి సంజయ్..దమ్ముంటే డీలిమిటేషన్ తో దక్షిణాదికి అన్యాయం జరగదని ప్రధానితో ప్రకటన చేపించు

**జిడిపి, డీలిమిటేషన్ మధ్య తేడా తెలియని అజ్ఞాని బండి సంజయ్**

**మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే తెలిసింది దోపిడి దొంగల ముఠా ఎవరో... ఎవరు ఎవరితో కలిశారో..**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి) :** కేంద్రమంత్రి బండి సంజయ్ దమ్ముంటే దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని ప్రధాని నరేంద్ర మోడీతో ప్రకటన చేయించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. అసలు బండి సంజయ్ కి డీలిమిటేషన్ ప్రక్రియపై కనీస అవగాహన లేదని, అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజల్లో చులకన అవుతున్నారని పేర్కొన్నారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ దేశంలో పార్లమెంటు నియోజకవర్గాల డీలిమిటేషన్ చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై చర్చించేందుకు చెన్నైలో ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాన్ని దోపిడి దొంగలు ముఠా సమావేశంగా బండి సంజయ్ అభివర్ణించడాన్ని రాజేందర్ రావు తప్పుపట్టారు. బాధ్యతయుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ కి కనీసం డీలిమిటేషన్ ప్రక్రియ పై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ దొంగల ముఠాతో బిజెపి లోపాయికార ఒప్పందం చేసుకుందో ప్రజలందరికీ అర్థమైందని ఆరోపించారు. అందుకోసమే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేదని, కేసుల భయంతోనే బిజెపికి లొంగిపోయిందని ధ్వజమెత్తారు. కెసిఆర్ ప్రధాని మోదీకి భయపడే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరెండర్ అయ్యారని ఘాటుగా విమర్శించారు. డీలిమిటేషన్ విధానంతో దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్ దెబ్బతింటుందని, ఆ సోయి తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి లేకపోవడం దారుణమని పేర్కొన్నారు. దేశ జిడిపికి, లిమిటేషన్ కు మధ్య అవినాభావ సంబంధం ఉంటుందని, ఆ జ్ఞానం కేంద్రమంత్రి బండి సంజయ్కి లేకపోవడం విస్మయం కలుగుతుందన్నారు. డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్ దెబ్బతింటుందని, పార్లమెంట్లో ప్రాతినిధ్యంతో పాటు అన్ని రంగాల్లోనూ అన్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రాలు సాధించిన అభివృద్ధికి తగ్గట్టు అన్ని రాష్ట్రాలకూ సమాన ప్రాతినిధ్యం ఉండేలా పార్లమెంట్ స్థానాల విభజన చేయాలని ఆయన పేర్కొన్నారు.

543 సీట్లు ఉన్న లోక్ సభలో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా 24శాతం (సీట్ల సంఖ్య 130) అని, పునర్విభజన తర్వాత ఏర్పడే కొత్త లోక్సభ సీట్లలో దక్షిణాదికి 33 శాతం వాటా సీట్లు ఇవ్వాలని, ఇదే దక్షిణాది రాష్ట్రాల డిమాండ్ అని ఇటీవల చెన్నైలో జరిగిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ స్పష్టం చేశారని రాజేందర్ రావు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ 50 శాతం ఎంపీ సీట్లను పెంచాలనుకుంటే అలా పెరిగే 272 సీట్లతో మొత్తం లోక్ సభ సీట్ల సంఖ్య 815 అవుతుందనీ , ఇందులో దక్షిణాది రాష్ట్రాలకు 33 శాతం అంటే 272 సీట్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం కోరారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించిన అంశాలు ప్రయోజనకరంగా ఉన్నాయని వెలిచాల రాజేందర్రావు తెలిపారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం ఆ విధంగా చర్యలు తీసుకోవాలని, జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేపడితే సహించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని తెలిపారు.

# దేశవ్యాప్తంగా ఒక యజ్ఞం లా ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 24 (జనంసాక్షి)**
కామారెడ్డి పట్టణంలోని శుభం ఫంక్షన్ హాల్ లో జై బాపు. జై భీమ్. జై సంవిధాన్ అభియాన్. సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు. దీనికి అబ్జర్వర్లుగా కామారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ . ఓబిసి జాతీయ ఉపాధ్యక్షుడు కత్తివెంకటస్వామి.బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర గిరిజన శాఖ కార్పొరేషన్ చైర్మన్. కొట్నక తిరుపతి. జుక్కల్. ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ నరేష్ జదవ్. ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొన్నారు. సభాధ్యక్షులుగా కైలాస్ శ్రీనివాసరావు వ్యవహరించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్. జై సంవిధాన్ . అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని, కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంబేద్కర్ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేయడానికే ఈ కార్యక్రమం చేపట్టాం ఉన్నారు.అంబేద్కర్పై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు గాను హోం మంత్రి అమిత్ షాను పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేయాలనే దే మా ప్రధాన డిమాండ్ అన్నారు.జిల్లా అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు వార్డు అధ్యక్షులు ప్రతి వాడవాడలో ఇంటింటికి మన రాజ్యాంగ అవశ్యకతను తెలుపుతూ మహాత్మా గాంధీ. అంబేద్కర్ . రాజ్యాంగాన్ని .చేత పట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు.అలాగే గాంధేయ మార్గంలో ఊరురా పాదయాత్ర చేపట్టాలని, పాదయాత్ర లో జాతీయ జెండా తో మహాత్మా గాంధీ చిత్ర పటం అంబేద్కర్ చిత్రపటం రాజ్యాంగం తీసుకెళ్ళాలన్నారు.రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశమనగడ సాధ్యం అన్నారు. కేంద్రంలోని బిజెపి రాజ్యాంగ విలువలను కాలరాస్తూ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తుందన్నారు. మతవాదుల నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే మరోసారి గాంధేయ మార్గంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్. పేరుతో గ్రామ గ్రామాన పాదయాత్రలు చేపట్టాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమ పార్టీ శ్రేణులు ప్రతి గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు.అంబేద్కర్ గొప్పతనాన్ని చాటి చెప్పి మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరూ ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొనని పనిచేయని పార్టీ నేతలపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే ఈ పాదయాత్రలో పాల్గొని ప్రజల బాగోగులు తెలుసుకొని వారి సమస్యలు తీస్తేనే మనం విజయం సాధిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు. గ్రామ అధ్యక్షులు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధం సంస్థ అధ్యక్షులు. మాజీ జెడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు కౌన్సిలర్లు సర్పంచులు. వార్డ్ మెంబర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవి కాలంలో తీసుకోవలసిన ఆరోగ్య సంరక్షణపై అవగాహన



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 24 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా జీఎం వెంకటయ్య ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ వారు అడిషనల్ ఏరియా హాస్పిటల్ ఆర్జీ-1 పర్యవేక్షణలో వేసవికాలంలో తీసుకోవలసిన ఆరోగ్య సంరక్షణపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. సోమవారం ఓసిపి-3 ప్రాజెక్టు ఎస్అండ్డి విభాగంలో ఆరోగ్య అధికారిణి డాక్టర్ పద్మ ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వడదెబ్బ తగిలినపుడు తలనొప్పి, తల తిరగడం, వాంతులు కావడం, నీరసం, వొళ్ళు నొప్పులు, కండరాల నొప్పులు వంటి లక్షణాల ఉంటాయన్నారు. వడదెబ్బ తీవ్రమైతే స్పృహ కోల్పోయి అపస్మారక స్థితికి గురయ్యే అవకాశం ఉంటుందని, వడదెబ్బకి గురైన వ్యక్తిని నీడ ఉన్న ప్రదేశానికి తరలించి అతని శరీరానికి గాలి తగిలేలా చూడాలని, అతను స్పృహలో ఉంటే ఓఆర్ఎస్ ద్రవం లేదా నిమ్మరసం లేదా మజ్జిగని కొద్దికొద్దిగా తాగించాలన్నారు. వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని, వేసవికాలంలో నీళ్లు ఎక్కువగా తాగాలని, తాజాగా వండిన ఆహారం మాత్రమే తినాలని, పుచ్చకాయ, కీర దోసకాయ, తాటి ముంజలు వంటివి తినాలని, తరచు నిమ్మరసం లేదా మజ్జిగ లేదా కొబ్బరినీళ్లు తాగాలని సూచించారు. మద్యపానం, శీతల పానీయాలు, మాంసం, వేపుడు వంటలు తీసుకోకూడదని తెలిపారు. ఎండలోకి వెళ్లినపుడు లేతరంగు దుస్తులు, తలకు టోపి లేదా తలపాగా ధరించాలని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఎస్అండ్డి ఇంచార్జ్ జనార్దన్, ఎస్ఇ శ్యామ్ సుందర్, రామ్కిషోర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శ్యాంసన్, పిట్ సెక్రెటరీ రాజా సాగర్, సంక్షేమ అధికారులు వి. రాజు, షేక్ అజీజ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు నిరసన



**వేములవాడ (జనంసాక్షి):** తెలంగాణలో ప్రజాపాలన కాదు.. లాఠీ రాజ్యమేలు తోందనీ.. హక్కుల కోసం డిమాండ్ల కోసం నిలదిస్తే అర్ధరాత్రి అరెస్టుల పర్వం కొనసాగుతోందని వేములవాడ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, రామతీర్థపు రాజు,సిరిగిరి రామచంద్రం మండిపడ్డారు. తమ డిమాండ్ల కోసం సోమవారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించి బిఆర్ఎస్ పక్షాన వారికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆశ వర్కర్లకు న్యాయం చేయాలని కోరారు. ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు చేయడం అంటే స్త్రీ జాతిని అవమానించినట్లే అని అన్నారు. వారి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు బిఆర్ఎస్ తరపున మద్దతు తెలుపుతామని ప్రకటించారు. మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, గోలి మహేష్, కుమ్మరి శ్రీనివాస్, నరాల శేఖర్,రాంపల్లి రాంబాబు,షేక్ పర్వేజ్,ఉమర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు : పావని గౌడ్

వేములవాడ (జనంసాక్షి): గత నెలలో మల్కపేట రిజర్వాయర్ నుండి ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్టతండా గ్రామానికి కాలువ ద్వారా ఒక్కరోజు నీళ్లు వదిలినందుకు రైతులు గండపెడతారో మోటార్లు కొనుక్కుని వాటికాలువకు అమర్చుకోగా తీరా మరుసటి రోజు నుండి నీళ్లు రాకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, ఈ విషయమై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ని ప్రశ్నిస్తే పోలీస్స్టేషన్లో అక్రమంగా కేసులు నమోదు చేయడం దారుణమని పావని గౌడ్ అన్నారు. ఫిర్యాదులో ఈ కాలువ వేములవాడ నియోజకవర్గంకి చెందినది కాదని పేర్కొనడం విడ్డూరమని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ని జిల్లాకి బాధ్యత గల నాయకుడిగా గుర్తించలేకపోవడం కాంగ్రెస్ నాయకుల అవివేకానికి నిదర్శనమని, రైతులకు నీళ్లు ఇవ్వాల్సింది పోయి రైతుల గురించి ప్రశ్నించిన తన మీద అక్రమ కేసు పెట్టడం ఏంటని ప్రశించారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదని,ప్రతిరోజు తెలంగాణ ప్రజల పక్షాన తెలంగాణ రైతుల పక్షాన వారి గొంతుకై నిలిచి ప్రశ్నిస్తూనే ఉంటాను అని స్పష్టం చేశారు. తనకు మద్దతుగా వచ్చిన బిఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తలకు,సోషల్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిమ్మశెట్టి విజయ్,కందుల క్రాంతి కుమార్,గోస్కుల రవి,మారం కుమార్,జోగిని శంకర్,ఆరేపల్లి నరేష్,పసుల ఆంజీ,పోతు అనీల్,ఉమర్,గోపు మధు,పర్వేజ్,రాకేష్,సుంకపాక రాజు, రఫి, సాయికృష్ణ, సంతోష్, షాహిద్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నిజాంసాగర్ మార్చి 24 (జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి పాటుపడుతుందని పిట్లం ఏఎంసీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ అన్నారు. సోమవారం నాడు నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చొరవతో లబ్ధిదారులకు మంజూరైనటువంటి పలు గ్రామాల వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓసిపి-3 సిహెచ్పీ దుర్గాదేవి ఆలయ 25వ వార్షికోత్సవం



యైటింక్లయిన్ కాలనీ మార్చి 24 (జనంసాక్షి) : సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసిపి-3 సీహెచ్పీలోని దుర్గాదేవి అమ్మవారి ఆలయ 25 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఓసిపి-3 సిహెచ్పీ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఈ ఉత్సవాలలో సోమవారం మండల పూజలు, చండీ వాహనము, నవగ్రహ హోమము, బలిప్రదానం, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, 108 కలశాల కుంభాభిషేకం, మహా ఆశీర్వచనం మెదలైన పూజా కార్యక్రమాలను శాస్త్రోత్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అఫిషియేటింగ్ జీఎం మాలోత్ రాముడు, ఏరియా ముఖ్య అధికారులు, యునియన్ నాయకులు హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం అందించారు. ఓసిపి-3 సిహెచ్పీ కేటాయించిన రవాణా లక్ష్యాలను రక్షణతో అధిగమించి ఉద్యోగులందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఇంచార్జ్ జీఎం కోరుకున్నారు. ఈ పూజ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, ఏజీఎం (వర్క్షాప్) ఎర్రన్న, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డీజీఎం (ఐఈడీ) మురళీకృష్ణ, అధికారులు సదానందం, జనార్దన్, పండరీనాథ్, షరీఫ్ మహమ్మద్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం సందర్శించి భరోసా కల్పించాలి



**చొప్పదండి, మార్చి 24 (జనంసాక్షి):** చొప్పదండి మండలంలో పంట నష్టపోయిన రైతులను ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం పరామర్శించి భరోసా కలుగ చేసి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. చొప్పదండి మండలం కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామాల్లో అకాల వర్షం, గాలి దుమారాల ధాటికి దెబ్బ తిన్న వివిధ రైతుల మొక్కజొన్న, వరి పంటలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి తో కలసి పరిశీలించి ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యను తీసుకు వెళ్తామని భరోసా కల్పించారు. అనంతరం సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్క కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే సుమారు మూడు వందల ఎకరాల పంట నష్టం జరిగిందని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం అంచనాలు రూపొందించి నివేదిక పంపమని క్షేత్ర స్థాయి ఆదికారులను అదేశించలేదని దీనితో గతంలో మాదిరే ఎలాంటి నష్ట పరిహారం అందదనే ఆందోళనలో రైతులు ఉన్నారని అందుకే స్థానిక శాసన సభ్యులు ఒక్కసారి నియోజక వర్గం పర్యటించి రైతుల్లో భరోసా నింపాలని ఆయన కోరారు.రాష్ట్రంలో ఇప్పటివరకు పంట నష్టపోయిన రైతులను, రాష్ట్ర మంత్రులు గాని, శాసనసభ్యులుగాని పరామర్శించకపోవడం విడ్డూరమని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే ఆలోచనలో లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్ , గొల్ల గట్టయ్య ,మొగిలి సారయ్య,, గన్ను నరసింహారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు,దొంతి సారపు సంపత్, గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలసాగరం అంజయ్య , సాదుల రమేష్ వెంకటరమణ ,బండారి సంపత్ రైతులు చీకటి శ్రీనివాస్ ,ఎడవల్లి లచ్చయ్య, దొంతి సారపు కనకయ్య ,గన్ను బుచ్చి రామ్ రెడ్డి ,వెంకటస్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# యూఎస్ ఎంఎల్ ఈ పరీక్షలో పోతుగల్ విద్యార్థి సత్తా



**ముస్తాబాద్,మార్చి 24 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం, పోతుగల్ గ్రామానికి చెందిన యువతి తన్నీరు శ్రీజని అమెరికా దేశంలో నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మకమైన యూఎస్ఎంఎల్ ఈ (యూనైటడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎగ్జామినేషన్)లో అర్హత సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పోతుగల్ కు చెందిన. తన్నీరు శ్రీరంగారావు, న్యాయవాది (మాజీ ఛైర్మన్ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి) వాణిశ్రీ దంపతుల కనిష్ఠ పుత్రిక. శ్రీజని రెండు విడతలుగా జరిగే సంబంధిత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యూయార్క్ లోని మంచి పేరు ప్రఖ్యాతి కలిగిన బ్రూక్లిన్ హాస్పటిల్‌లో ఇంటర్నల్ మెడిసిన్‌లో మూడు సంవత్సరాలు రెసిడెన్సీ చేయడానికి సీటు సంపాదించారు. మూడేళ్ల తర్వాత పొందే ఆ దేశ పీజీ పట్టాతో ప్రపంచంలోని ఏ దేశంలోనైన వైద్యసేవలు అందించడానికి అవకాశం ఉంటుంది. శ్రీ రగారావు తెలిపారు. హైదరాబాద్‌లోనే 1- 10వ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తిచేసిన తర్వాత మెడిసిన్‌లో మంచి ర్యాంకు సాధించడం ద్వారా ఫ్రీ సీటు సంపాదించిన శ్రీజని హైద్రాబాద్ లోని భాష్కర వైద్య కళాశాలలో మెడిసిన్ చదివారు. ఈ ఘనత సాధించి తమ ఊరుకి మంచి పేరు తీసుకొనివచ్చిన శ్రీజనిని కుటుంబసభ్యులతో పాటు పోతుగల్ గ్రామస్తులు అభినందించారు.

# ఆశా కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు




**ముస్తాబాద్ మార్చి 24 (జనంసాక్షి):**ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఆశ కార్యకర్తలను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ మాన్యాయమైన డిమాండ్లను పరిష్కారం కోరుతూ సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉన్నందున ముస్తాబాద్ పోలీసులు మా ఆశా కార్యకర్తల ఇళ్లలోకి వెళ్లి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆశా కార్యకర్తల నాయకురాలు మంజుల తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పి కరుణ మాధవి లక్ష్మి సార్ సరళవాని జ్యోతి జమున పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 30 ఏండ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

- మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**నాగిరెడ్డిపేట,మార్చి 24 (జనంసాక్షి) :**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ జరిగిందని మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా నాయకులు కుంటోళ్ల యాదగిరి అన్నారు.సోమవారం నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం గ్రామంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంబెడ్కర్ విగ్రహనికి,పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకంచేశారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు మార్చి 20న నిండు శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూన్నామని అన్నారు.30 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం ఫలితం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హయంలో శాసనసభల్లో బిల్లు ఆమోదం పెట్టారని,ఈనెల నుండి ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు వేసిన వర్గీకరణతోనే జారీ చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తొంట సాయిలు, మాదిగ,ప్రధాన కార్యదర్శి కుంటోళ్ల రాజు,సహాయ కార్యదర్శి రాజుపేట రవి,ప్రచార కార్యదర్శి, నాగరాజు,కర్రోల బాబు,రాజగళ్ల పద్మారావు,కర్రోళ్ల రాములు,కరోల శ్రీను,కర్రోల్ల ప్రవీణ్,కరోల్ల పద్మారావు,కుంటోళ్ల సాయిలు, భూమయ్య,కిషన్తో పాటు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాట్య గురువు శిరీషకు వెంకటేశ్వర స్వామి అవార్డు



**కమ్మర్పల్లి,24మార్చి (జనంసాక్షి) :** కూచిపూడి నాట్య గురువు శిరీషకు వెంకటేశ్వర స్వామి అవార్డు ప్రధానం చేసిన కీర్తి ఆర్ట్స్ అకాడమీ ఉగాది విశిష్టత పురస్కారా నృత్య పోటీలలో కమ్మర్పల్లి శ్రీ పరమేశ్వర నృత్య కళనీలయ గురువు గంట శిరీష ఆధ్వర్యంలో కూచిపూడి నాట్యం విద్యార్థులు వి.శివని, జె.నమ్రత,బి. భవ్యశ్రీ,ఎ. లారణ్య,కె.మధుశ్రీ,సిహెచ్. అక్షర,జె.రిషి ప్రియ,కే.మిథిలాదేవి,పి.చైత్ర,వై.భువనేశ్వరిసోమవారం రోజున హైదరాబాదులోని భాస్కర ఆడిటోరియం బి.ఎం. బీర్ల సైన్స్ సెంటర్ నిర్వహించిన నృత్య పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నటరాజ స్వామి విగ్రహాలతో పాటు సర్టిఫికెట్లు అవార్డులు గెలుపొందారు మరియు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ కూడా కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళకారిణుల తల్లి దండ్రులు నాట్య పోటీల నిర్వహించిన కీర్తి ఆర్ట్స్ అకాడమీ అలాగె నాట్య గురువు శిరీషకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**గంభీరావుపేట మార్చి 24 (జనంసాక్షి):** గంభీరావుపేట్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతనంగా ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించడం జరిగిందిలో వోల్టేజ్ , కారణంగా రైతులకు ఇబ్బందికరంగా మారడంతో నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం జరిగింది.దీనిలో భాగంగా సెస్ చైర్మన్ గౌరనేని నారాయణరావు అలాగే కొత్తపెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడం భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆజాం ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎలుక రాజు పెద్దూరు గణేష్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

# సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు పట్ల హర్షం



**రుద్రంగి, మార్చి 24 (జనంసాక్షి) :** మండలంలోని ఉమ్మడి మానాల పరిధిలో గల వీరుని తండా గ్రామానికి సిసి రోడ్డు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపీ ధర్మపురి అరవింద్ లకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎంపీ నిధుల నుండి తమ గ్రామానికి హనుమాన్ టెంపుల్ వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ప్రధాని మోడీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నిజాంబాద్ ఎంపీ అరవిందుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు తెలిపారు అలాగే గ్రామ ప్రజల తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు

# రియల్ ఎస్టేట్ క్షీణత దేశవ్యాప్తంగా ఉన్న సమస్య

- అక్బరుద్దీన్ వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటం



**మంథని, (జనంసాక్షి) :** హైడ్రాతో హైదరాబాద్ నగరంలో, అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఎంఐఎం శాసనసభ్యుడు అక్బరుద్దీన్ ఓవైసీ సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన మాటలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. రియల్ ఎస్టేట్ క్షీణత దేశవ్యాప్తంగా ఉన్న సమస్య అని, ఇది హైదరాబాద్‌ను మాత్రమే కాకుండా ముంబై, ఢిల్లీ బెంగళూరు వంటి మహానారాల్లో సైతం ఉందన్నారు. హైడ్రా (హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తి రక్షణ సంస్థ) విజయం, ప్రజలు దానిపై కలిగి ఉన్న నమ్మకంలో స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. 9వేలకు పైగా ఫిర్యాదులు హైడ్రాకు అందగా, 7000కు పైగా ఫిర్యాదులను హైడ్రా పరిష్కరించిందన్నారు. వాస్తవాలపై దృష్టి పెడదాం, కల్పనపై కాదు..అని మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపక్షాలకు హితవు పలికారు. అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఏ ప్రభుత్వ భూమిని అమ్మడం లేదని, తప్పుడు ప్రచారాన్ని అంతం చేయాలన్నారు.

# అధికారికంగా గుర్తింపు కల్పించేలా శిక్షణ అందించాలి

◆ కోవిడ్‌లో ప్రజలకు అందుబాటులో గ్రామీణ వైద్యులే ◆ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**రాయికల్ మార్చి24(జనంసాక్షి):** వైద్యులకు అనుబంధంగా వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని అధికారికంగా ప్రభుత్వం శిక్షణ అందించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ మండల గ్రామీణ వైద్యుల నూతన కార్యవర్గానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ వైద్యులకు శిక్షణ అందించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం పల్లెల్లో రోగులకు అవగాహన కల్పిస్తూ గ్రామీణ వైద్యులు దిశా నిర్దేశం చేయడంతో సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయి.అన్నారు.కోవిడ్ సమయంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేవని వారి త్యాగాలకు గుర్తింపుగా ఆర్ఎంపి పి.ఎం.పి లకు ఆటకం కలగకుండా ప్రభుత్వం పునరాలోచన చేసి శిక్షణ అందించి సర్టిఫికెట్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు



మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,షాకీర్, ఆంజనేయులు,మురళి,రాజేష్,గుమ్మడి సంతోష్, అశోక్, ఆర్.ఎం.పి పిఎంపీల మండల అధ్యక్షులుగా చెలిమెల మల్లేష్,ప్రధాన కార్యదర్శిగా రొట్టె శ్రీధర్, కోశాధికారి యం. డి. సామీర్ పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితురాలు ఆర్థిక సహాయం అందజేత



**ముత్తారం, మార్చి 24(జనంసాక్షి) :** చిన్ననాటి స్నేహం బంధం రక్త సంబంధాలకన్నా గొప్పదిగా ఉంటుందని ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 సంవత్సరంలోని పదవ తరగతి విద్యార్థులు నిరూపించారు. చిన్ననాటి స్నేహితురాలు అరుణ అనారోగ్యంతో బాధపడుతుందని తెలిసిన వెంటనే పూర్వ విద్యార్థులు తనను కలిసేందుకు కరీంనగర్‌లోని అన్నపూర్ణ అనాథాశ్రమానికి వెళ్లి కలసి ఆరోగ్య పరిస్థితి చూసి చలించిన స్నేహితులు ఆమెకు సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులు కలిసి ?30,000 సేకరించి ఆమె కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాటాడుతూ స్నేహితుల బంధం వదిలిపెట్టేది కాదని సమాజంలో ఎంతోమంది పరిచయమై దూరం అవుతారు కాని స్నేహబంధం అనేది చివరి శ్వాస వరకు మిగిలి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, అమ్ము శ్రీనివాస్, గోపగని శ్రీనివాస్, ప్రణిత, రజిత, కరుణ, గట్టు రమేష్, వెల్పూరి సంపత్రావు, అమ్ము కిరణ్, కొత్తిరెడ్డి రవీందర్ రెడ్డి, గిరి వీరేందర్, పొన్నం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చితపటానికి

# పాలాభిషేకం కొమ్ము బాలయ్య



**ముస్తాబాద్ మార్చి 19 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్మిటరాజు ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ 30 సంవత్సరాల పోరాటం ఇవాల్టి రోజున పూర్తి అయిన సందర్భంగా మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే తెలంగాణ ప్రజల కోరిక నెరవేర్చినందుకు వివిధ పార్టీల ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మాజీ సర్పంచులు కొమ్ము బాలయ్య సాకలి రమేష్, నల్ల నరసయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సుంచు మల్లయ్య నల్ల బుచ్చయ్య ,మాదురి కిషన్, కాంగ్రెస్ నాయకులు ఏళ్ల బాల్ రెడ్డి, గజేల రాజు, గుండెలిశ్రీనివాస్, శీల ప్రశాంత్, భాను, మచ్చ కొండయ్య, ఎద్దిండినరసింహారెడ్డి, చేవుల మల్లేష్ యాదవ్, వివిధ పార్టీ నాయకులు దండోరా నాయకులు పాల్గొన్నారు.

## పురాతన వరి రకాల సేకరణకర్త యాదగిరి శ్రీనివాస్‌కు జాతీయ పురస్కారం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కల్వచర్ల గ్రామానికి చెందిన పురాతన వరి రకాల సేకరణకర్త, సంరక్షకుడు ఏఈఓ యాదగిరి శ్రీనివాస్ రైతుసేవ విభాగంలో అవార్డుకు ఎంపిక అవగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సూర్యనారాయణ చేతుల మీదగా హైదరాబాదులోని సుందరయ్య కళానిలయంలో సర్వేజనా సుఖినోభవంతు సంస్థ ఆధ్వర్యంలో జరిగినఉగాది పురస్కారాలు 2025 కార్యక్రమంలో స్వర్ణ నంది అవార్డును అందుకోడం జరిగింది. వరి విత్తనాలపై విభిన్న పరిశోధన చేస్తూ , పూర్వకాల విత్తనాలను సేకరిస్తూ వాటిని వివిధ ప్రయోగాత్మక పద్ధతిలో పెంచుతూ జాతి సంపదను కాపాడుతున్న యాదగిరి శ్రీనివాస్ కృషి అభినందనీయం. ఈరోజు అవార్డు తీసుకొని స్వగ్రామానికి విచ్చేసిన యాదగిరి శ్రీనివాస్ ను మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే , కొత్త మార్పులకు నాంది పలుకుతున్న శ్రీనివాస్‌కు ప్రత్యేక అభినందనలు, ఈరోజు జాతీయస్థాయిలో కల్వచర్ల గ్రామాన్ని పేరు తీసుకెళ్లినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రయోగాలు చేసి ఉన్నత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో రాపెల్లి రమేష్, ప్రసాద్,సిలివేరి అభి పాల్గొన్నారు.

# వావిలాలలలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ అవగాహన ర్యాలీ




**జమ్మికుంట, మార్చి 24 (జనంసాక్షి):** జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వావిలాల గ్రామములో సోమవారం డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ఎస్ టి మేరీ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. వావిలాల గ్రామములోని పుర వీధులలో టిబి అంతం – మన అందరి పంతం. టిబి రహీత సమాజాన్ని నిర్మిద్దాం టిబికి పరీక్షలు ఉచితం, టిబికి మందులు ఉచితం వంటి నినాదాలతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ రాజేష్, హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి టిబి వ్యాధి లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పారు. ఎవరికైనా రెండు వారాలకి మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవటం, రాత్రి పూట చెమటలతో జ్వరం రావటం, దగ్గులో తెమడ పడటం, అలసట వంటి మొదలగు లక్షణాలు ఉంటే వెంటనే హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించు కోవాలని విద్యార్థులకు సూచించారు. వ్యక్తి గత పరిశుభ్రత పై అవగహన కల్పించినారు. వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. అనంతరం విద్యార్థులచే మానవహారం నిర్వహించి టి బి ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమములో డాక్టర్ రాజేష్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దు గేరోజ్, హెల్త్ సూపర్ వైజర్స్ సదానందం,కుసుమకుమారి, స్టాఫ్ నర్స్ సాయికుమార్, ఏఎన్ఎం రమ,ల్యాబ్ టెక్నీషియన్ రామక్రిష్ణ, ఆశా కార్యకర్తలు సుమలత, రమ, మణి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు



**చొప్పదండి, మార్చి 24 (జనంసాక్షి):** చొప్పదండి పట్టణంలో గత కొన్ని రోజులుగా ఆగిపోయిన సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులను ప్రారంభించి తొందరగా పూర్తి చేయాలని కోరుతూ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మావూరపు మహేష్ ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు .పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనులు 16 నెలలుగా నిలిపివేయడంతో వ్యాపారస్తులు,ప్రయాణీకులు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల ఎదురుకుంటున్నారని అన్నారు.రోడ్డు వెడల్పు చేయకుండానే డివైడర్ నిర్మించడంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రయాణీకులు ప్రమాదాల భారిన పడుతున్నారని, రోడ్డు పై మట్టి పేరుకుపోవడంతో దుమ్ము ధూళితో వ్యాపారస్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారని,పట్టణ రోడ్డు అంతా గుంతల మాయం అయిందని అన్నారు.ఈ సమస్య పట్ల జిల్లా పాలనాధికారితో మాట్లాడి ఫిర్యాదు చేశానని అన్నారు.

# వ్యవసాయ యాంత్రికరణకు మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలి



**మంథని, (జనంసాక్షి) :** ఆర్థిక సంవత్సరం 2024- 25 గాను వ్యవసాయ యాంత్రికరణకు మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని మంథని వ్యవసాయ సంచాకులు సంచాలకులు ఎన్. అంజని ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ కింద సబ్సిడీపై బ్యాటరీ స్ప్రేయర్లు, చేతి పంపులు, సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ ,పవర్ టిల్లర్ ,బ్రష్ కట్టర్ ,పవర్ విడర్ రోటవేటర్, కల్టివేటర్లు లు (మహిళా రైతులకు) అందుబాటులో ఉన్నాయని దీనికి సంబంధించి సమీప మండల వ్యవసాయ అధికారి దగ్గర దరఖాస్తు చేయాలని తెలిపారు.

# గుడిగంటకు ఉరివేసుకొని ఆత్మహత్య



**ముస్తాబాద్ మార్చ్ 24 (జనంసాక్షి) :** ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన గాడిచర్ల పరుశరాములు 50 ఆదివారం అర్ధరాత్రి పెద్దమ్మ దేవాలయంలో గుడిగంటకు ఉరివేసుకొని మృతి చెందినట్లు గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. మృతునికి భార్య పద్మ ఇద్దరు కుమారులు ఉన్నారు. భూమి వివాదం వల్ల మృతి చెందినట్లు భార్య పేరు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## చికిత్స పొందుతున్న కూలీలను

# పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామం నుండి ఆటోలో రైతు కూలీలు పనికి వెళుండగా నాగేపల్లి స్టేజ్ వద్ద ఆటో బోల్తా పడి ప్రమాదవశాత్తు శనివారం రోజున యాక్సిడెంట్ కాగా గోదావరిఖనిలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదివారం రాత్రి పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్య సిబ్బందికి మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

◆ ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి



**ఎడపల్లి, మార్చి 24 (జనంసాక్షి) :** ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని అయితే రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కడపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ దన్వాల్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ మాట్లాడుతూ, రైతులు వరి కోత కోసిన వెంటనే సహకార సంఘ సిబ్బందికి తమ నంబర్లను నమోదు చేసుకోవాలని అయితే రైతులు కేవలం కోసిన పంటకే నంబర్ తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే గన్ని బ్యాగుల విషయంలో రైతులకు అందించిన బ్యాగులను తిరిగి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తద్వారా సహకార సంఘం నష్టాల పాలు కావాల్సి వస్తుందన్నారు. అయితే రైతులకు అందించిన గన్ని బ్యాగులను తిరిగి సహకార సంఘం సిబ్బందికి అందించాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారంలో సహకార సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దన్వాల్ నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్, సహకార సంఘం కార్యదర్శి రాజారాం, సహకార సంఘం డైరెక్టర్లు బర్దిపూర్ ప్రవీణ్, జొగ్గరి సుదర్శన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, ఎడపల్లి మాజీ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, రైతులు నాయుడు పోతన్న, పండరి నాథ్, కేసరి శంకర్ గౌడ్, దూస గంగాధర్, మల్కయ్య, జొగ్గరి మోహన్, రవీందర్ రెడ్డి, గుంజలి రెడ్డి, మనోజ్, చిట్టెపు హన్మాండ్లు పటేల్, నగేష్, కంచరి శ్రీనివాస్, అబ్బరెడ్డి, న్యావనంది నాగన్న, సహకార సంఘం సిబ్బంది కేసరి ప్రభాకర్ గౌడ్, గంగాధర్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రైతు మృతి

## పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి



**రుద్రంగి, మార్చు 24 (జనంసాక్షి) :** రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం మండల కేంద్రానికి చెందిన బోనగిరి లక్మిరాజం గుండెపోటు తో మరణించగా వారి కుటుంబాన్ని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. మృతునికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కడు పేధ కుటుంబం అయినందున ప్రభుత్వ పరంగా వచ్చే రైతు బీమాను స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో ఐదు లక్షల బీమా చెక్కును మృతుడి కుటుంబానికి తొందరగా వచ్చే విధంగా కృషి చేస్తానని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు తర్రే మనోహర్,అశోక్,దయ్యాల శ్రీనివాస్, అక్కేనపెల్లి శ్రీనివాస్,దయ్యాల రమేష్, గణేష్,తది తరులు ఉన్నారు.

# ఆశ వర్కర్ల అరెస్టు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతి మార్చి 25 (జనంసాక్షి) :** ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉన్నందున వేములవాడ అర్బన్, రూరల్ మండలాల ఆశ వర్కర్లు సోమవారం హైదరాబాదు వెళుతున్న సందర్భంగా ఆశా వర్కర్లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఆశ వర్కర్లకు పిఎఫ్ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆశ వర్కర్లు అందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆశ వర్కర్లు అందరికీ న్యాయమైన కోరికలు నెరవేర్చుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఆ హామీలను ఇప్పుడు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కడరి రాములు, ఆశా వర్కర్లు జయశీల, ధమ్మ లత, ఉమా, జ్యోతి, రేఖ, అర్బన్, రూరల్ మండలాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

◆ అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి,మార్చి 24(జనంసాక్షి) :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఓదెల మండలం గుంపల గ్రామానికి చెందిన ఎం.గట్టయ్య సర్వే నెంబర్ 53/2 లో 8 గుంటలు, సర్వే నెంబర్ 58 సి లో 34 గుంటలు, సర్వే నెంబర్ 58సి/2 లో 6.5 గుంటల భూమి తన తండ్రి నుంచి తన వాటాగా సంక్రమించి ందని,ఈ భూమికి తన పేరు మీద పట్టా చేయించి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఓదెల తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.మంథని మండలం లక్కారం గ్రామానికి చెందిన పి.విజయ లక్ష్మి, సి.హెచ్. నాగమణి శుక్రవారం పేట గ్రామ శివారులో ఎకరం మండల భూమి ఉందని, ఆ భూమి జాతీయ రహదారి క్రింద పోతుం దని, తమకు పరిహారం రెండవ కిస్తే రాలేదని, పరిహారం ఇప్పించా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డివిజన్ అధికారి మంథని కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు గోదావరిఖని ప్రాంతానికి చెందిన శేషగిరిరావు తనకు రేషన్ కార్డు క్రింద ఆరు కిలోల బియ్యం వస్తున్నాయని, తనకు అంత్యోదయ కార్డు మార్చగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగుండం నగరం విద్యుత్ నగర్ ప్రాంతానికి చెందిన రుక్సానా ఇందిరమ్మ ఇండ్ల కింద తాను దరఖాస్తు చేసుకున్నానని తన పేరు జాబితాలో రాలేదని తనకు ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మునిసిపల్ కమిషనర్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మార్వోకు సన్మానం



**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండలంలో ఎమ్మార్వోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మిని సోమవారం లైవ్ నరేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వారి సమస్యలను సకాలంలో తీర్చే అధికారులను ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి దిలీప్ కుమార్, రాజు, బొల్లం శ్రీనివాస్, కమలాకర్, దుండి నరేష్, బండి ప్రభాకర్ పాల్గొన్నారు.

## 26వ తేదీన శివాలయం ఆలయ భూముల కౌలు లీజు బహిరంగ వేలం

**బోధన్, మార్చి 24 (జనంసాక్షి) :** ఈనెల 26వ తేదీన బోధన్ శ్రీ చక్రేశ్వర శివమందిరంకు చెందిన పాండు తర్ఫులో గల ఎకరం 35 గుంటల సాగు భూమికి రెండు సంవత్సరాల కాల పరిమితికి బహిరంగ వేళము ద్వారా కౌలు లీజుకు వేలంపాటను నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రాములు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 26వ తేదీన ఉదయం 11 గంటలకు చక్రేశ్వర శివ మందిరము కార్యాలయంలో కౌలు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గలవారు ముందుగా 2 వేల రూపాయలను డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి రాములు స్పష్టం చేశారు.

## పటోడాలో రామనామ మహా హెూమం



**బోధన్, మార్చి 24 (జనంసాక్షి) :** ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా మహారాష్ట్ర కొండలవాడి సమీపంలోని పటోడా గ్రామంలో నెలకొన్న కోరిన కోరికలు తీర్చే దక్షిణముఖి ఆంజనేయ స్వామి సన్నిధానంలో సోమవారం బోధన్ మారుతి మందిర్ ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహారాజ్ ఆధ్వర్యంలో రామనామ మహా హెూమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర్రమంలో బోధన్ నుండి ఆంజనేయ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొనడంతో పాటు రామనా మ హెూమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ గురు స్వాములు కన్నయ్య గురుస్వామి, చందు గురుస్వామి, విజయ గురుస్వామి, రాజు గురుస్వామి, శ్రీనివాస్ ఆంజనేయ స్వాములు పాల్గొన్నారు.

## ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలకై నిరుద్యోగ యువకులు బాలులు



**గంభీరావుపేట మార్చి 24(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుకు నిరుద్యోగ యువకులకు రెవెన్యూ కార్యాలయం చుట్టూ బారులు తీరుతున్నారు. పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం నిరుద్యోగ యువత నుండి ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రలు జత చేయవలసిందిగా రెవెన్యూ కార్యాలయానికి యువకులు పరుగులు తీస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకానికి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకునే అవకాశాలు ఉండడంతో, దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే వారికి కార్యాలయంలో అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చెయ్యలేరు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు అందరూ ఒకటే లైన్ నిలబడి ఇబ్బందికరంగా ఉందని మహిళలు వండిపడుతున్నారు. ఈనెల 17 నుండి మొదలైన పథకం వచ్చే నెల 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, ముందస్తుగానే యువకులు కుల ఆదాయ సర్టిఫికెట్లకై దరఖాస్తు చేసుకుంటున్నారు. దీంతో మండల కేంద్రంలోని జిరాక్స్ సెంటర్లు, మరోవైపు తాసిల్దార్ కార్యాలయం యువకులతో కిటకిటలాడుతున్నాయి.

## దొంగల బీభత్సం

◆ 8ఇళ్లలో చోరీకి యత్నం

◆ పోలీసులకు సవాల్‌గా మారిన దొంగతనాలు



**శంకరపట్నం, మార్చి 24(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. 8 ఇండ్లలో చోరీకి ప్రయత్నించారు. తాళం వేసి ఉంచిన ఇల్లే టార్గెట్‌గా దొంగతనాలకు పాల్పడ్డారు. వెండి బంగారం ఆభరణాలు నగదు ఎత్తుకెల్లినట్టు గ్రామస్తులు పేర్కొన్నారు. పోలీసులు క్లూస్ టీం తో వివరాలు సేకరించారు. డాగ్ స్క్వాడ్ బృందంతో కేసును లోతుగా పరిశీలించారు. త్వంలోనే కేసును ఛేదించి దొంగలను పట్టుకుంటామని హుజురాబాద్ సిఐ పులి వెంకట్, కేశవపట్నం ఎస్ఐ కొత్తపెల్లి రవి తెలియజేశారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

◆ నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి ◆ సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి,మార్చి 24(జనంసాక్షి) :** ఈనెల 21న కురిసిన అకాల రాళ్ళ వర్షం, వడగండ్ల వాన పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో రైతులు పంట నష్టపోయారని, వారికి తక్షణమే పంట నష్టపరిహారం అందించాలని, అందుకు నిధులు విడుదల చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. హైదా రాబాద్‌లో అసెంబ్లీ హాల్లో సీఎం ఛాంబర్ లో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే విజయ రమణారావు కలిసి పంట నష్టం, రైతు లకు పరిహారం చెల్లింపుపై వినతిపత్రం అందజేశారు. పెద్దపల్లి నియోజ కవర్గంలోని 2 మండలాల్లోని 11 గ్రామాల్లో 1035 మంది రైతులకు చెందిన వరిపంట దెబ్బతిందని, 6 మండలాల్లోని 28 గ్రామాల్లో 828 మంది రైతులకు చెందిన 1084 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు వర్షం వల్ల నష్టం వాటిల్లిందని సీఎంకు తెలిపారు. అలాగే ఒక మండలంలోని గ్రామంలో 30 మంది రైతులకు సంబంధించి 20 ఎకరాల్లో కూరగా యల తోటలు దెబ్బతిన్నాయని వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వ్యవసాయ అధికారులతో పంటనష్టం సర్వే చేయించి ప్రాథమిక అంచ నా రూపొందించామని పేర్కొన్నారు. తాను స్వయంగా పెద్దపల్లి నియో జక వర్గంలోని పంటపొలాలు, మొక్కజొన్న చేన్లు, కూరగాయల తోటల ను పరిశీలించి పంట నష్టంపై అధికారులతో సమీక్షించానని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. 1896 మంది రైతులకు చెందిన 2627 ఎకరాల్లో పంటలు నష్టపోయారని తెలిపారు. పెద్దపల్లి నియోజకవ ర్గంలోని పంట నష్టపోయిన రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. సీ ఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి రైతులను ఆదుకుంటా మని అభయమిచ్చారని ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. నష్టపరిహారం తక్షణమే అందేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నా రు. పంట నష్టపోయిన రైతులకు తొందరలోనే పరిహారం అందించి ఆదుకుంటామని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణ అవగాహన ర్యాలీ






**పెద్దపల్లి,మార్చి 24(జనంసాక్షి) :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి పురవీధుల గుండా అమర్ చంద్ కల్యాణమండపం వరకు క్షయ వ్యాధి నివారణ అవగాహనా ర్యాలీని నిర్వహించారు. తదనంతరం అమర్ చంద్ కల్యాణమండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్యశా ఖాధికారి డా.జి. అన్నాప్రసన్న కుమారి.మాట్లాడుతూ జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమము ద్వారా హైరిస్క్ జనాభా 120345 మంది లక్ష్యం కాగా 132944 (110 శాతం) మందికి టి.బి. స్క్రీనింగ్ చేసి అందులో 14723 మందిని టి.బి. అనుమానితులను గుర్తించడం జరిగినది. అందులో 8,584 మందికి తెమడ పరీక్ష మరియు 13263 మందికి ఎక్స్ రే పరీక్ష నిర్వహించగా తెమడ పరీ క్ష ద్వారా 226 మందికి మరియు ఎక్స్ రే ద్వారా 276 మందికి అనగా మొత్తం 502 మందిని క్షయ వ్యాధి సోకిన వారిగా గుర్తించడం జరిగినది. వీరందిరికి చికిత్స ప్రారంబించనైనది. వీరికి పౌష్టికాహా రం కోసం న్యూట్రిషన్ కిట్స్ లను చిన్న తరహా పరిశ్రమల సంస్థ సౌజన్యంతో అభయ ఫౌండేషన్ వారి ద్వారా అందించడం జరిగింది అన్నారు.ఈ నిక్షయ్ శివిర్ కార్యక్రమం విజయవంతం అగుటకు జిల్లా కలెక్టర్ సహకారం ఎంతో ఉన్నది అని, వారు ఎక్స్ రే మిషన్ ను కొని ఇచ్చారు అని అన్నారు. ఈ సందర్బంగా వివిధ అవగాహనా కార్యక్ర మాలలో పాల్గొన్న టిబి ఛాంపియన్‌వి. రామకృష్ణను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పద్మ పాణి స్వచ్ఛంద సంస్థ , వై ఆర్ జి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని వారి సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రామ్ అధికారి డా.కె.వి.సుధాకర్ రెడ్డి,ఇతర ప్రోగ్రామ్ అధికా రులు డా . బి .శ్రీ రాములు , డా.వి . వాణి శ్రీ , డా . బి. కిరణ్ కుమార్ , వైద్యాధికారి డా.శ్రవణ్ కుమార్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కె. రాజగోపాల్ , ఐ సి టి ఎస్ మరియు టి బి ప్రోగ్రాం సిబ్బంది , ఎ. ఎన్. ఎం. లు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్ సీజ్

◆ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ ◆ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని భార్గవి సర్వీస్ స్టేషన్ ను సీజ్ చేసిన అధికారులు



**కాల్వశ్రీరాంపూర్,మార్చి 24(జనంసాక్షి) :** లైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్ ను సీజ్ చేస్తున్నట్టు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు.సోమవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని భార్గవి సర్వీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి లైసెన్సు లేని కారణంగా సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ తనిఖీలలో భార్గవి సర్వీస్ స్టేషన్ (యజమాని వి.రమేష్) ఫారం బీ లైసెన్స్ లేకుండానే వ్యాపారం చేస్తున్నట్లు గమనించి సీజ్ చేశామని అన్నారు. పెట్రోల్ బంక్ లో 20 లక్షల 37 వేల 248 రూపాయల విలువ గల ఉన్న 9992 లీటర్ల పెట్రోల్, 10,022 లీటర్ల డీజిల్ లను కూడా సీజ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ తనిఖీలలో డిప్యూటీ తహసిల్దారులు సంతోష్ సింగ్ ఠాగూర్, రవీందర్,సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

# ఆవిష్కర్త అవార్డు పొందిన రైతుకు ప్రత్యేక అభినందనలు

◆ అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి,మార్చి 24(జనంసాక్షి) :** ఆవిష్కర్తగా జాతీయస్థాయి సంస్థ నుంచి అవార్డు పొందిన రైతు మల్లారెడ్డిను అదనపు కలెక్టర్ డి.వేణు అభినందించారు.సోమవారం ప్రజావాణి కార్య క్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రైతు ఆవిష్కరిత ఎర్రం మల్లారెడ్డిని కలిశారు.పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి డ్రం సీడర్ పద్ధతితో విత్తనాలు జల్లడం, ఇతర ఆధునిక పద్ధతులను పాటించి అత్యధికంగా వారి దిగుబడులు సాధించిన నేపథ్యంలో న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సంస్థ ఇన్నోవేటర్ ఫార్మర్‌గా ఎంపిక చేసి అవార్డు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంబంధిత రైతును అభినందించి, ఆధునిక పద్ధతులను ఇతర రైతుల కూడా పాటించి అధిక దిగబడులు సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత రైతు,తదితరులు పాల్గొన్నారు.

# తొర్రి కొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎస్వీఆర్ గార్డెన్‌లో ఇఫ్తార్ విందు



**సుల్తానాబాద్,మార్చి 24(జనంసాక్షి):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు తొర్రి కొండ ప్రభాకర్ రమాదేవి ఆధ్వర్యంలో స్థానిక ఎస్వీఆర్ గార్డెన్లో ముస్లిం మైనార్టీ లకు తన సొంత ఖర్చులతో ఇఫ్తార్ విందు ను కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తొర్రికొండ ప్రభాకర్ రమాదేవి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నేత దణ్నాయక్ శ్రీనివాసరావు తో పాటు పలువురు హాజరై సహపంక్తి భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా తొర్రికొండ ప్రభాకర్ మాట్లాడు తూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం ఆనందాన్నిచ్చిందని స్పష్టం చేశారు. అల్లా దయవల్ల ప్రజలందరూ సుభిక్ష ంగా సుఖ సంతోషాలతో ఉండాలని తొర్రి కొండప్రభాకర్ రమాదేవి వేడుకున్నారు. పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం మైనార్టీ సోదరి సోదరులు అత్యంత సంతోషాలతో జరుపుకో వాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలు ఉపవాసం ఉండి తమ యొక్క దైవమైన అల్లాను ప్రార్థించి అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటారని వారు స్పష్టం చేశారు. అన్ని మతాలు సమానమైన భావంతో భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకుం టారని వారు స్పష్టం చేశారు. తొర్రి కొండ ప్రభాకర్ తన సొంత ఖర్చులతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్ తో పాటు ముస్లిం మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

# గోశాలకి విరాళం అందించిన గాయత్రి విద్యా నికేతన్ విద్యార్థులు



**పెద్దపల్లి,మార్చి 24(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్‌కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు బొమ్మకల్ (కరీంనగర్) లోని కామధేను గో విజ్ఞాన కేంద్రం (గోశాల) ను సందర్శించారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్‌లు విద్యార్థులతో కలిసి గోశాల నిర్వాహకులు పుల్లూరి రామారావుని కలిసి గోశాల నిర్వ హణ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ క్షేత్ర పర్యటనలో భాగంగా పిల్లలలో సేవా గుణా న్ని పెంపొందించాలనే ఆలోచనతో ఈ రోజు బొమ్మకల్ లోని గోశాల ని సందర్శించడం జరిగింది అన్నారు. మన పూర్వీకులు గోవును పవిత్రంగా భావించి సంరక్షించారు. ఈ దిశగా సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అన్నారు. గోవుల సంరక్షణలో భాగంగా మా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సేకరించిన 25,016 గోశాల నిర్వాహకులు పుల్లూరి రామారావు గారికి అందించి, ఈ విరాళాన్ని గో సంరక్షణ, పోషణ, ఆహార సరఫరా కోసం వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఇ టి స్రవంతి, విద్యార్థినీ విద్యార్థులు, గోశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతుల పేరిట అక్రమాలు



◆బిచ్కుంద శివారులో ఎల్లయ్య అండ్ సన్స్ స్టోన్ క్రషర్ మూతపెట్టాలి
◆డాంబర్ ప్లాంట్ తో రోగాల బారిన పడుతున్న గ్రామస్తులు
◆ఉద్యమం ఉధృతం చేస్తామని జనం హెచ్చరిక







**బిచ్కుంద మార్చి 24 (జనంసాక్షి):**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద శివారులో 512 సర్వే గల ఎల్లయ్య అండ్ సన్స్ స్టోన్ క్రషర్ మూతపెట్టాలని జనాలు కోరుతున్నారు. మండలకేంద్రంలోని మరియు గోపన్పల్లి గ్రామంలోని ప్రజలు క్రషర్ మరియు డాంబర్ ప్లాంట్ల వల్ల కాలుష్యం, ధూళి, శబ్ద కాలుష్యం వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. క్రషర్ మరియు డాంబర్ ప్లాంట్లు గాలి మరియు నీటి కాలుష్యానికి కారణమవుతోంది. ఈ ప్లాంట్ల నుండి వచ్చే ధూళి గ్రామంలోని ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అంతేగాకుండా స్టోన్ క్రషర్ నుండి వచ్చే శబ్దం వల్ల ఇండ్లకు బీటలు వస్తున్నాయని, అంతేగాకుండా గ్రామంలోని ప్రజలకు నిద్రలేమి మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందని ఆరోపిస్తున్నారు. కాగా స్థానిక ప్రజలు ఈ సమస్యల నుండి ఉపశమనం కోరుతున్నారు. కాలుష్యాన్ని నియంత్రించడానికి మరియు ప్లాంట్ల కార్యకలాపాలను పర్యావరణానికి అనుకూలంగా మార్చడానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతేగాకుండా ఈ డాంబర్ ప్లాంట్, స్టోన్ క్రషర్ బంద్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వెంటనే మండల ఎమ్మార్వో, మండల పోలీస్ శాఖ, బాన్సువాడ సబ్ కలెక్టర్, కలెక్టర్ లు స్పందించి గ్రామ ప్రజలు ఆరోగ్యకరమైన, శుభ్రమైన జీవనానికి హక్కు గలవారు. చట్టాన్ని పాటించని ఈ క్రషర్, డాంబర్ ప్లాంట్ ప్రజల జీవనాన్ని నాశనం చేస్తున్నాయి.

## ఆపరేటర్ ను అవమానించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### లంబాడా హక్కుల పోరాట సమితి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 24 (జనంసాక్షి)**
ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఒక ఆదివాసి కార్పొరేటర్ అయిన సుజాతని అవమానం చేసే పద్ధతిలో మాట్లాడి సుజాతకు అవమానపరిచినందుకు ఎమ్మెల్యే సుధీర్ మాట్లాడినందుకు వారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి చైర్మన్ రాణా ప్రతాప్ రాథోడ్ నాయక్ లంబాడా హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్ సోమవారం మీడియాతో మాట్లాడుతూ చట్టపరంగా రాజ్యాంగబద్ధంగా, సుధీర్ రెడ్డి చేసిన తప్పులకు వ్యతిరేకంగా అన్ని రకాలుగా కొట్లాడుతామని సుజాత కుటుంబానికి అండగా నిలబడతామని తెలియజేశారు. ఒకవైపు రాజ్యాంగపరంగా కొట్లాడుతూనే రెండోవైపు సుధీర్ రెడ్డిని రాజకీయ సమాధి చేస్తామని స్పష్టం చేశారు. సుధీర్ రెడ్డి లాంటి వ్యక్తి రాజకీయాలకు పనికిరాడు. కుల అహంభావంతో, స్త్రీల పట్ల చులకన భావంతో, మగ దురహంకారంతో వ్యవహరిస్తున్నటువంటి వ్యక్తి చట్టసభల్లో ఉండడానికి అర్హుడు కాదని, వెంటనే అతన్ని చట్టసభలను తొలగించాలని, సుధీర్ రెడ్డి కి ఏ మాత్రం నైతిక విలువలు ఉన్న వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, రాజ్యాంగ మీద ఆయన చేసిన ప్రమాణానికి ఆయన కట్టుబడి లేదని తెలియజేశారు. ఎల్బీనగర్ ప్రజలు, రాష్ట్ర గిరిజనులు ఈ సంఘటన పట్ల స్పందించి, సుజాత కుటుంబానికి ఆదివాసీ గిరిజన బంజారా లంబాడా సంఘాలు సుజాత కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటామని తెలియజేశారు. గిరిజన బంజారా జాతి సుజాత కుటుంబానికి అన్నివేళలా అందుబాటులో ఉండి అండగా నిలబడతామని తెలియజేశారు. త్వరలోనే జాతీయ ఎస్టీ కమిషన్ కు ఢిల్లీకి వెళ్లి కలుస్తామని అన్ని రాజ్యాంగబద్ధ సంస్థల్లో సుధీర్ రెడ్డికి వ్యతిరేకంగా కంప్లీట్ చేసి న్యాయాన్ని పొందుతామని ఆదివాసీ లంబాడా బంజారా గిరిజన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, బద్రి నాయక్,లాలూ నాయక్, సతీష్ నాయక్, గిరిజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలి

నాగిరెడ్డిపేట్ మార్చి 24 (జనం సాక్షి)
విద్యార్థి దశ నుంచే సేవా భవాని అలవర్చుకోవాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ సేవా పథకం కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది. విద్యార్థులు గ్రామ ప్రాంతాల్లో వారం రోజుల పాటు ఉండి గ్రామస్తులతో మమేకమై పారిశుద్ధం వ్యవసాయ వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిలో మార్పు తెచ్చేలా కార్యచరణ రూపొందించారు. ఈ ఏడాదిలో ఎన్ఎస్ఎస్ 55 సంవత్సరాలు పూర్తి చేసుకోగా హైదరాబాద్ రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామం ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయానికి చెందిన 127 మంది విద్యార్థులు ఈనెల 18 నుండి శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమాన్ని 24వ తేదీ వరకు ఏడు రోజులపాటుకు కొనసాగించారు. కార్యక్రమంలో విద్యార్థులకు సమాజంపై అవగాహన ఏర్పడడంతో పాటు సేవా భావం అలవాడింది. ఇందులో భాగంగా ప్లాస్టిక్ నివారణపై అవగాహన,లింగకర్షణ బుట్టలు,మట్టి నమూనా సేకరణ,ఉన్నత విద్యపై అవగాహన,ఉచిత వైద్య శిబిరం,లాంటి కార్యక్రమాల్లో విద్యార్థులకు మంచి అనుభవం కలిగిందని వారు తెలిపారు. చివరి రోజు భాగంగా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించి ఈశిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ విజిత శ్రీనివాస్ రెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్ ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్,ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ అనిల్ రెడ్డి,గ్రామ కార్యదర్శి తిరుపతి,ఎన్ఎస్ ఎస్ అధికారులు శివాని, ఉపేందర్,127 వాలంటర్లు పాల్గొన్నారు.

## వి ఆర్ కె అకాడమీ మైక్రో షెడ్యూల్ విడుదల



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 24 (జనంసాక్షి)**
వి ఆర్ కే అకాడమీ మైక్రో షెడ్యూల్ విడుదల ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థుల కొరకు ప్రముఖ కాంపిటీటివ్ టెస్టు అయిన ఎప్ సెట్ మరియు నీట్ భోధించుటకు ఏర్పాటు చేసిన షార్ట్ టర్మ్ కోచింగ్ లో భాగంగా విద్యార్థులకు పరిపూర్ణ అవగాహన కలిగించడానికి, మైక్రో షెడ్యూల్ విడుదల చేయడం జరిగింది. వీఆర్కే అకాడమీలో నిష్ణాతులైన అధ్యాపకులచే పూర్తిస్థాయిలో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఆర్కే గ్రూప్ సి ఈ ఓ డాక్టర్ జైపాల్ రెడ్డి తెలియజేశారు. ప్రముఖ మ్యాథ్స్ ఫాకల్టీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో అధ్యాపకులు కలిసి ఈ షెడ్యూల్ రూపొందించారు. దీని ప్రకారంగా బోధించడం వలన విద్యార్థులందరూ సకాలంలో అద్భుతంగా రాణించగలుగుతారని వారు తెలియజేశారు. అదేవిధంగా త్వరలో టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ పూర్తి చేసుకోబోయే విద్యార్థులకు సైతం భవిష్యత్తులో వారు రాయబోవు కాంపిటీటివ్ టెస్ట్ లో దీటుగా రాణించుటకు స్పెషల్ బ్రిడ్జ్ కోర్సును మరియు పాలీసెట్ టిఎస్ ఆర్ జె సి ఎంట్రెన్స్ కోచింగ్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు విద్యార్థులు అందరూ దీని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే గ్రూప్స్ సీఈవో జైపాల్ రెడ్డి, దత్తాత్రి, నవీన్, శ్రీకాంత్, శంకర్, నరేష్,మహేష్, విజయ్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.